


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

13 శుక్రవారం నవంబర్ 2026 పేజీలు: 3

ప్రజాసమస్యలపై పాలకుల నిర్లక్ష్యం



- పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు
- హామీలకే పరిమితమవుతున్నారా?

హుజూర్‌నగర్ నవంబర్ 12 సత్య నిష్ఠ: ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకపోవడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, విద్యుత్ వంటి సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ వాటి పరిష్కారంలో జాప్యం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రజాప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు మాత్రం మారడం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు, హామీలు కాకుండా ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై బాధ్యతాయుతమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

- పంచాయతీల్లో 100 శాతం గెలుపే ధ్యేయం
- విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే శిరీషాదేవి

పోలవరం నవంబర్ 12 సత్యనిష్ఠ: ఓటరు దేవుళ్ళ తీర్పుకు అనుగుణంగా మెరుగైన పాలన అందించాలని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల, వై.రామవరం మండల కేంద్రాల్లో గురువారం మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, పొత్తూరి కాంతరెడ్డి అధ్యక్షతన విజేతల సన్మాన సభ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరు తీర్పు అమోఘమని, హామీల అమలుతో ఉత్తమ ఫలితాలు వచ్చాయని, తక్కువ ఓట్లతో ఓడిన స్థానాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. అడ్డతీగల జెడ్పీటీసీ విజేత వంతల రాజేశ్వరి, వై.రామవరం జెడ్పీటీసీ విజేత గొర్లె అమ్మాజి, జర్త వెంకట రమణ రెడ్డి, పొత్తూరి కాంతారెడ్డి, పల్లాల వెంకట రమణ రెడ్డి తదితరులను సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల్లో సమన్వయంతో 100 శాతం గెలుపే లక్ష్యమని, ప్రతీ వార్డులో కూటమి జెండా ఎగరాలని, పొత్తు ధర్మం పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని, కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు.



కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, జెడ్పీటీసీ గొర్లె అమ్మాజి, మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, మండల పార్టీ నాయకులు జజ్జువరపు శ్రీనివాస్ చౌదరి, ఎడ్ల శ్రీనివాస్, వంక సతీష్, జారగెడ్డ మాణిక్యాలరావు, ప్రధాన కార్యదర్శి చిన్నాలుదొర, ఎంపీటీసీ విజేతలైన పల్లాల వెంకట రమణ రెడ్డి, మడకం భాగ్యలక్ష్మి, ఎడ్ల శ్రీదేవి, సింగంశెట్టి ఆదిలక్ష్మి, చెక్క వెంకటరమణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కోహెన్స్ సువెన్ పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలి

- కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసిన సర్పంచులు
- జనావాసాలకు దూరంగా తరలించాలి



సూర్యాపేట నవంబర్ 12 సత్యనిష్ఠ: కోహెన్స్ సువెన్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ వలన పరిశ్రమ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి హాని జరుగుతుందని తక్షణమే శాశ్వతంగా మూసివేసి జనావాసాలకు దూరంగా తరలించాలని కోరుతూ కోహెన్స్ పరిశ్రమ పరిసర ప్రాంతాల సర్పంచులు, తండావాసులు హైదరాబాదులోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేసి మాట్లాడారు. ఫిర్యాదు చేసిన వారిలో జాటోత్ తండ గ్రామ సర్పంచ్ జాటోతు నగేష్ నాయక్, కాసరబాద సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి, ఇమాంపేట గ్రామ సర్పంచ్ నగిరే నాగేశ్వరి నాగరాజు, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్, రామ్ల తండ సర్పంచ్ హథీరాం, రూప్ల తండ సర్పంచ్ భిక్షం నాయక్, తాళ్లఖమ్మంపహాడ్ సర్పంచ్ మండవ వీరాంజనేయులు, కె.టి అన్నారం సర్పంచ్ శరభా చారీలు ఉన్నారు. ఇటీవల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురి నుంచి ఫిర్యాదులు అందడంతో కాలుష్య నియంత్రణ మండలి పరిశ్రమకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినా ఆ కంపెనీ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలను ధిక్కరిస్తూ సిబ్బందితో సోలార్ తో పరిశ్రమను యథావిధిగా నిర్వహిస్తుందని వాపోయారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరిశ్రమ వలన పరిసర ప్రాంతాల ప్రజలు విపరీతమైన విష కాలుష్యం, దుర్వాసన, తరచుగా జరిగే ప్రమాదాల వలన అనేకమంది మృతి చెంది అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. పరిశ్రమను మూసివేయాలని పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులు, తండావాసులు డిమాండ్ చేస్తున్నప్పటికీ పరిశ్రమ నిర్వాహకులు ఖాతరు చేయడం లేదని వాపోయారు. తక్షణమే కోహెన్స్ సువెన్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిట్టు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలవాలి

- 339 చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్
- సూపర్ ఎల్ నినోపై అప్రమత్తంగా ఉండాలి

దేవరకొండ నవంబర్ 12 సత్యనిష్ఠ: దేవరకొండ నియోజకవర్గంలో రూ. 2.14 కోట్ల విలువైన 339 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశంపై రైతులు, ప్రజలు ముందస్తు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేసే పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు కష్టం కలుగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, లబ్ధిదారులు, అధికారులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరువు సాయం ఎక్కడ, ప్రకటనలకే పరిమితమా

- దళారులతో కాంగ్రెస్ కుమ్మక్కు, రోడ్లపాలైన రైతాంగం
- ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి బోనస్ చెల్లించాలి



కోదాడ నవంబర్ 12 సత్యనిష్ఠ:కోదాడ నియోజకవర్గంలో రైతు సమస్యలపై విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతుల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. ఎల్ నినోతో పంట నష్టపోయిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఇంత వరకు ఒక్క రూపాయి కరువు పరిహారం ఇవ్వలేదని, దళారులతో కుమ్మక్కై ధాన్యం రేట్లు తగ్గించారని, గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీ ఇచ్చిన ధాన్యం బోనస్ వెంటనే జమ చేయాలని, రోడ్లపై కుప్పలు పోసిన ధాన్యం కోసం ఐకేపీ కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని, పెండింగ్ కరువు పరిహారం విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వల్లాపురం నుండి చనుపల్లి వెళ్లే రోడ్డు మరమ్మత్ చేయాలి

బెల్లంకొండ సత్యనారాయణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కోదాడ – నవంబర్ 12 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధిలోని నడిగూడెం. ఈనెల 15వ తారీకు నల్లగొండలో జరిగే ఆలిండియా కిసాన్ మహాసభ బహిరంగ సభ జయప్రదం చేయాలని మండలంలోని వల్లాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వల్లపురం జాతర ప్రసిద్ధిగాంచిందని మహా శివరాత్రి సందర్భంగా వేలాది మంది ప్రజలు ఈ జాతరకు హాజరవు తారని అలాంటి పుణ్య క్షేత్రం ఉన్న వల్లాపురం నుండి చనుపల్లి వెళ్లే దారిలో గుంటల మయంగా ఉండి నడవ లేని పరిస్థితి ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి తారు రోడ్డుగా నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, ఎస్కే సైదా హుస్సేన్, ఆనీఫ్ ,మదర్ సాబ్, కాసిం సాబు,నాగేంద్రచారి,ఉపేంద్రచారి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో దారుణం, దళితుడి తల పగలగొట్టిన వైనం

- కులం పేరుతో దూషిస్తూ 15 మంది దాడి
- రిమాండ్ చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన

మిర్యాలగూడ నవంబర్ 12 సత్యనిష్ఠ:దీపావళి పండుగ రోజున స్థానిక గాంధీనగర్ నందు సుమారు రాత్రి 12 గంటల సమయంలో వైశ్య కులానికి చెందిన షరాబు జగదీష్, ధనుంజయ క్యాటరర్స్, అతని కుమారుడు, అతని మిత్రులు రెండు, మూడు గంటల పాటు పెద్ద ఎత్తున బాంబులు కాలుస్తుండగా షరాబు జగదీష్ ఇంటి ముందర గల దైద సత్యం కుమారులు వారితో ఇంట్లో పేషెంట్ ఉన్నారు, ఈ సమయంలో బాంబులు వద్దని వారించినందున దానిని దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించిన షరాబు జగదీష్, అతని భార్య, కొడుకు, అతని అన్న కుమారులు, వారి మిత్రులు, వర్కర్లు సుమారు 15 మంది దైద సత్యం ఇంటి మీద దాడి చేసి నడి బజారులో ఆయన కుమారుడిని కర్రతో కొట్టి తల పగలగొట్టినారు. కులం పేరుతో దూషిస్తూ మా మీదకే వస్తారురా అని అక్కడ ఉన్న ఆపుతున్న వారిని కూడా గాయపరిచినారు. జాత్యహంకారంతో ఒక దళితుడిని కులం పేరుతో దూషిస్తూ



నలుగురు చూస్తుండగా తల పగిలేలా గాయపరిచి అవమానపరిచిన అట్టి వ్యక్తులను వెంటనే రిమాండ్ చేసి జైలుకు పంపాలని దళిత సంఘాల ఐక్యవేదిక తరఫున డిమాండ్ చేస్తూ ఒకవేళ రిమాండ్ చేయని పక్షంలో దళిత సంఘాలన్నీ కలిసి నిరసన కార్యక్రమాలు చేయడానికి కూడా వెనకాడబోమని తెలియజేస్తూ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక డిఎస్పీ రవికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ జాడి రాజు, తాళ్లపల్లి రవి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, కుందారపు రమేష్ బహుజన సమాజ్ వాది పార్టీ, రెమడాల పరశు రాములు కె.వి.పి.ఎస్ అధ్యక్షులు, తరి ఎల్లయ్య ఎం.జె.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాడ్గుల శ్రీనివాస్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు, మొండి కత్తి లింగయ్య టి.ఎం.హెచ్.డి రాష్ట్ర అధ్యక్షులు, షేక్ ఖాజా మైనార్టీ నాయకులు, ఆకారపు రాములు దళిత అభివృద్ధి సంక్షేమ సంఘం, చిత్రం ఉమా టి.ఎం.హెచ్.డి జిల్లా అధ్యక్షురాలు, మాచర్ల సైదులు ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు, బొప్పని నగేష్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, పుట్టల దినేష్ బి.ఎస్.పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్, పోలె పాక సురేందర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ, ఎమ్మార్పీ ఎస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, మచ్చ ఏడుకొండలు, నూక పొంగు కాశయ్య, మడుపు శ్రీనివాస్, పుట్టల సందీప్, ఎం.డి మగ్దుంపాషా మాజీ వైస్ చైర్మన్, కుమారి ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం, ఎస్కే గాలి బీఎస్పీ నాయకులు, సందాల శంభయ్య, వంగూరి రవి, ఉబ్బపల్లి రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ మండల, మిర్యాలగూడ అధ్యక్షులు, ఎండి మాజిద్ మైనార్టీ నాయకులు, దైద వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్, పోతుగంటి కాశి ఎంసీపీఐ యు జిల్లా సహాయ కార్యదర్శి, పోగుల యాదయ్య గౌడ్, ఇలియాస్ మైనార్టీ నాయకులు, చెలిమెల పద్మయ్య, చిలుముల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ వృత్తి విద్య కోర్సుల విద్యార్థులకు ఓజేటి

కోదాడ – నవంబర్ 12 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధిలోని నడిగూడెం మండల కేంద్రంలో గల కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఓజేటి(ఆన్ ద జాబ్ ట్రైనింగ్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చదువు తున్న కోర్సులకు అను బంధంగా ఉన్న రంగాల్లో స్వయం ఉపాధి కల్పన కోసం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కళాశాలలో ఉన్న సిపి, ఓఏ, ఏఈటి ,ఇటి , ఎం ఎల్ టి, ఎంపీహెచ్డబ్ల్యు కోర్సులు చదువు తున్న విద్యార్థులకు ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం రెండు నెలల పాటు ఓజేటి కార్యక్రమం నిర్వహించాలి, దీనిలో భాగంగా నడిగూడెం కళాశాల విద్యార్థులు నడిగూడెం లోని విద్యుత్ ఉప



కేంద్రం, పిఎసిఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖాన, మోటార్ సర్వీసింగ్ సెంటర్ లలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తరగతి గదుల్లో విన్న పాఠ్యాంశాలకు అను గుణంగా క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మకంగా నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఇంటర్ బోర్డు కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా కోర్సుల బోధకులు శ్రీధర్, సిహెచ్ కృష్ణ, మహేష్, వీరన్న, మదర్, ధనుంజయ్, నగేష్, హేమ, మనీ, నాగరాణి, శైలజ కోర్సుల విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

- స్థానిక సంస్థల సామర్థ్య అభివృద్ధిపై చర్చసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్

వేములపల్లి నవంబర్ 12 సత్యనిష్ఠ:మండల పరిషత్ కార్యాలయంలో సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. కార్యాలయంలో అభివృద్ధి



కార్యక్రమాలు, స్థానిక సంస్థల సామర్థ్యాభివృద్ధి అంశాలపై నిర్వహించిన 45 రోజుల కార్యక్రమ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని స్థానిక సంస్థల అభివృద్ధి, పరిపాలనా సామర్థ్యం పెంపొందించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు యువకుడు మృతి, కుటుంబానికి విరాళాలు

- ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలి, ముప్పిడి మారయ్య
- హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి

ఔరవాణి, నార్కెట్పల్లి ఆగస్టు 23 సత్యనిష్ఠ: ఔరవాణి గ్రామం, నార్కట్ పల్లి మండల్, నల్గొండ జిల్లాకు చెందిన బొంతల నవదీప్ 05.06.2010న జన్మించి, 19.08.2026 రోజున పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. కుటుంబం 12 లక్షలు ఖర్చు పెట్టినా ప్రాణం దక్కలేదు. తండ్రి రఘుపతి, తల్లి ప్రేమలత, కూతురు నందిని, వీరి కుటుంబం శోక దుఃఖంలో మునిగిపోయింది. కష్టాలు ఏడిస్తే పోవు, సుఖాలు నవ్వితే రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ అక్కరకు రాని హామీలు ఇచ్చి దేశాన్ని అప్పుల్లో ముంచారని, ఇప్పటికైనా మేల్కొని ఆడవాళ్లకు ఫ్రీ బస్సు తొలగించాలని, ఏ ఆడమనిషి బస్ టికెట్ లేక చనిపోవడం లేదని, పేద ప్రజలు హాస్పిటల్ ఖర్చులు భరించలేక చనిపోతున్నారని, కావున హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని ఔరవాణి గ్రామకంఠ స్టేట్ సర్పంచ్ ముప్పిడి మారయ్య కోరారు.



ఈరోజు 23.08.2026న అందిన విరాళాలు ఇవి.ముప్పిడి మారయ్య, గ్రామకంఠ స్టేట్ సర్పంచ్: 25 కిలోల బియ్యం, రూ. 2500గ్రామ ఉప సర్పంచ్: రూ. 10,000వార్డు నెంబర్లు కలిసి: రూ. 30,000ఆడపిల్లలు: రూ. 16,000కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: రూ. 2,00,000 మొత్తం విరాళం: రూ. 2,58,500, 25 కిలోల బియ్యంఇలాగే నాయకులు గానీ, ప్రజలు గానీ ఎంతో కొంత ఆర్థిక సాయం బొంతల రఘుపతి కుటుంబానికి చేయాలని, ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలని ముప్పిడి మారయ్య కోరారు.

నల్లగొండలో కిసాన్ సభ బహిరంగ సభను జయప్రదం చేయండి

- రైతాంగం ఐక్యంగా పోరాడాలి, కొండమడుగు నర్సింహ్మా పిలుపు

ముత్తిరెడ్డిగూడెం, భువనగిరి నవంబర్ 12 సత్యనిష్ఠ: నవంబర్ 15న నల్లగొండ ఎన్ జి కాలేజీ గ్రౌండ్ లో జరిగే కిసాన్ సభ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.
ముత్తిరెడ్డిగూడెంలో పోస్టర్ ఆవిష్కరణలో సీపీఎం శాఖ కార్యదర్శి కొండ అశోక్, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు



కొండమడుగు నాగమణి, కూకుట్ల కృష్ణ, కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కొండ ఐమావతి, కుకుట్ల చొక్కా కుమారి, గొటి శారదమ్మ, బొడుసు పద్మ, కొండమడుగు సువర్ణ పాల్గొన్నారు.

కందుల రాజు రెడ్డి మృతి బాధాకరం

- కుటుంబాన్ని పరామర్శించిన రవీంద్ర కుమార్
- ఆర్థిక సహాయం అందజేత



పి.ఏ పల్లి నవంబర్ 12 సత్యనిష్ఠ: పి.ఏ పల్లి మండలం అంగడి పేట గ్రామానికి చెందిన కందుల రాజు రెడ్డి మృతి అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం అంగడి పేట గ్రామంలో కందుల రాజు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రవీంద్ర కుమార్ వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాజు రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మునగాల అంజి రెడ్డి, ఎర్ర యాదగిరి, రామావత్ శ్రీను, అంతిరెడ్డి, బొలిగొర్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

13వ అంతర్‌జిల్లాల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నల్లగొండ, నవంబర్ 12: నల్లగొండ పట్టణం చర్లపల్లిలోని సేయింట్ మేరీస్ సీబీఎస్‌సీ పాఠశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న 13వ అంతర్ జిల్లాల జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్-2026 వాల్ పోస్టర్‌ను 15వ వార్డు కార్పొరేటర్ దొడ్డి రమేశ్ గురువారం పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. షూటింగ్ బాల్ జిల్లా వైర్ పర్సన్, సేయింట్ మెరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ బి. బాలా మాట్లాడుతూ పట్టణంలో నిర్వహించనున్న ఈ ఛాంపియన్ షిప్‌లో వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొననున్నారని, పోటీలను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సైదిరెడ్డి, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సభ్యులు, అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ రెజీ, సిస్టర్ ప్రవళిక, ఉపాధ్యాయులు యూసుఫ్, నిషాత్ అంజుం, వసంత, చంద్రమతి, రోస్ ప్రవీణ, జ్యోతి పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం


అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డినాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత



వేములపల్లి నవంబర్ 12 సత్యనిష్ఠ:మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల అమలుపై జరిగిన సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, నాణ్యత, పారదర్శకతతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామస్తుల సహకారం కోరిన ముప్పిడి మారయ్య

- సొంత ఖర్చుతో ఆలయ నిర్మాణానికి సిద్ధం
- నెల రోజుల్లో పూర్తి చేస్తానని హామీ



ఔరవాణి, నార్కెట్పల్లి నవంబర్ 12 సత్యనిష్ఠ: ఔరవాణి గ్రామంలో ముత్యాలమ్మ దేవత ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ ముప్పిడి మారయ్య కోరారు. ఎన్నికల అనంతరం తాను సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మిస్తానని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నానని తెలిపారు. గ్రామ ప్రజల నుంచి ఎలాంటి విరాళాలు వసూలు చేయకుండా, అవసరమైన అనుమతి లభిస్తే నెల రోజుల్లో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఒకవేళ గ్రామస్తులందరూ కలిసి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయిస్తే కూడా తనకు ఆనందమేనని పేర్కొన్నారు. మంచి పనిని అడ్డుకోవడం ధర్మం కాదని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రామ ప్రజలు సహకరించి ముత్యాలమ్మ ఆలయ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని కోరారు.